జయజయహే...మహిషాసుర మర్దిని..


బాల పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి మహిషాసురమర్దిని అలంకారం


సత్యదేవునికి విశేష అలంకారం


మహిషాసుర మర్దినిగా నడివీధి గంగమ్మ

కడప కల్చరల్ : దసరా ఉత్సవాల ముగింపును సూచిస్తూ వచ్చిన దుర్గాష్టమిని పురస్కరించుకుని ఆదివారం దాదాపు అన్ని అమ్మవారి ఆలయాలలోనూ మహిషాసుర మర్దిని అలంకారం చేశారు. కడప రాయడు దేవునికడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిని చిన్నశేష వాహనంపై ఊరేగించారు. అలాగే శ్రీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు. శ్రీ విజయ దుర్గాదేవిమాతను మహాగౌరీదేవిగా అలంకరించారు. గడ్డిబజారు శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో శ్రీ మోహినీగా అలంకరించారు. మున్సిపల్ హైస్కూలు వద్దగల శ్రీ రాజరాజేశ్వరీదేవిని మహిషాసుర మర్దినిగా కొలువుదీర్చారు. హనుమప్పవీధిలోని శ్రీ భద్రావతి భావనారుషి ఆలయంలో అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించారు. బాలపోలేరమ్మను మహిషాసుర మర్దినిగా, నబీకోట శివాలయంలో కూడా మహిషాసుర మర్దినిగా అలంకారం చేశారు. అలాగే నగర శివార్లలోని లలితాంబిక ఆలయంలో అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించారు. ఎర్రముక్కపల్లె చౌడేశ్వరి, నబీకోట శివాలయం, దశమహావిద్య భువనేశ్వరీ ఆలయంలో అమ్మవార్లను మహిషాసుర మర్దిని అలంకారంలో కొలువుదీర్చారు. కడప విజయదుర్గ ఆలయంలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


భావనారుషి ఆలయంలో మహిషాసుర మర్దిని అలంకారం


బాల పోలేరమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు


శిల్పారామంలో...


విజయదుర్గమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి


మహిషాసుర మర్దినిగా వాసవీ కన్యకాంబ


మహాగౌరీగా శ్రీ విజయదుర్గమ్మ


చిన్న శేషవాహనంపై కడప రాయుడు

ఉదాత్త ఆశయంతో మానవత

కడప కల్చరల్/ కడప ఎడ్యుకేషన్ : మానవత సంస్థను వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి ఉదాత్త ఆశయంతో ప్రారంభించారని మానవత సంస్థ కడప నగర అధ్యక్షులు సుబ్బరాయుడు తెలిపారు. నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నెలవారి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు.. సంస్థకు ఆర్థికంగా చేయూత ఇచ్చిన వారి గురించి వివరించారు. శాంతి ర్యాలీ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సెంట్రల్ కమిటీ డైరెక్టర్ రాటాల గోపి, డాక్టర్ పుత్త బాలిరెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా నారాయణ కళాశాల జనరల్ మేనేజర్ రామకృష్ణ శర్మ జ్యోతిర్మయి దంపతులను సత్కరించారు. కవి రచయిత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కల్లూరు బాలఎల్లారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో నగర కోశాధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

రేపు యవ్వనస్తుల రిట్రీట్

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరంలో స్టార్ ఫంక్షన్ హాలులో యవ్వనస్తుల రిట్రీట్ నిర్వహిస్తున్నట్లు రిటీమర్ దైవ ప్రసంగీకులు డాక్టర్ బి. సుధీర్ తెలిపారు. మంగళవారం ఉదయం 9.30 నుంచి 2.00 గంటల వరకు నిర్వహిస్తామన్నారు.

శిల్పారామంలో ఆటా-పాట అదుర్స్

కడప కల్చరల్: దసరా పండుగతోపాటు ఆదివారం ఆటవిడుపులో భాగంగా కడప నగర పరిధిలోని శిల్పారామంలో చిన్నారులు ప్రదర్శించిన ఆటా-పాట అదుర్స్ అనిపించాయి.

'బాస్' సేవలు ప్రశంసనీయం

కడప కల్చరల్ : శ్రీకృష్ణ దేవరాయ బలిజ అభ్యుదయ సేవా సమితి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని నగర బలిజ ప్రముఖులు కొనియాడారు. సేవా సమితి తృతీయ వార్షికోత్సవ వేడుకలను నగరంలోని ఇంటర్నేషనల్ కల్యాణ మండపంలో నిర్వహించారు. తొలుత ముఖ్యఅతిథిగా హాజరైన ముగ్గురాళ్ళ అమరప్ప దంపతులను, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆంజనేయులు, కడప ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా, యూనియన్ లీడర్ గా సేవలను చేస్తున్న సింగినాల శ్రీనివాస్‌తోపాటు 65సంవత్సరాలు దాటిన బలిజ ప్రముఖులను బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి శివప్రసాద్ ఘనంగా సత్కరించారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా డీఏ పెంచాలి

కడప ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరిగిన ధరలకు అనుగుణంగా డీఏ పెంచాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు అన్నారు. ఆదివారం కడప యూటీఎఫ్ భవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంకా రెండు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శి సివి రమణ, నాయకులు దావుద్దీన్, కిరణ్‌కుమార్, జావిద్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

అష్ఫాఖుల్లాఖాన్ సేవలు మరువలేనివి

కడప వైఎస్ఆర్ సర్కిల్ /కడప కోటిరెడ్డిసర్కిల్ : దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను బలి ఇచ్చిన అష్ఫాఖుల్లాఖాన్ సేవలు మరువలేనివని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఆరిఫ్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో అష్ఫాఖుల్లాఖాన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అష్ఫాఖుల్లాఖాన్ స్ఫూర్తితో బీజేపీ మతోన్మాద విధానాలను ఎండగడదాం.. విభజన హామీల కోసం ఉద్యమిద్దాం అని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. అష్ఫాఖుల్లాఖాన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని జేకే యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లయన్ ఖాదర్‌బాష పిలుపు నిచ్చారు. ఆదివారం కడప నగరంలోని మట్టి పెద్దపులి ప్రాంతంలో సొసైటీ కార్యాలయంలో అష్ఫఖుల్లాఖాన్ జయంతి ఘనంగా నిర్వహించారు.

31న ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

కడప వైఎస్ఆర్ సర్కిల్: ఈ నెల 31న జిల్లాలో నిర్వహించనున్న ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ పిలుపు ఇచ్చారు. ఆదివారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు.

దుస్తులు పంపిణీ

కడప కార్పొరేషన్: దసరా పండుగను పురస్కరించుకొని 20వ డివిజన్ కార్పొరేటర్ వై. మాధవి, వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి శ్రీరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక అపూర్వ కళ్యాణ మండపంలో మేయర్ సురేష్ బాబు చేతుల మీదుగా అందజేశారు.

1న ప్రజా రక్షణ భేరి

కడప వైఎస్ఆర్ సర్కిల్: నవంబర్ 1న కడపలో సీపీఎం ప్రజా రక్షణ భేరి సభను నిర్వహిస్తున్నట్లు సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలో ని సీపీఎం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర నవంబర్ 1న కడపకు రానున్నట్టు తెలిపారు.

ప్రత్యేక పూజలు

కడప కార్పొరేషన్: దసరా ఉత్సవాల సందర్భంగా కడప విజయదుర్గాదేవిని టీటీడీ బోర్డు సభ్యుడు మాసీమ బాబు దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ దుర్గా మల్లికార్జున రావు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించానని ఆయన తెలిపారు.